రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

# ఎన్.డి.ఎ. ని విస్తరించడం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

శ్రీ రాం విలాస్ పాశ్వాన్ గారి లోక్ జనశక్తి పార్టీ బీజేపితో చేతులు కలపాలని, ఎన్.డి.ఎ.లో భాగస్వామ్యం కావాలనీ నిర్ణయించింది. దానికితోడు, చాలామంది రాజకీయ నాయకులు, ప్రముఖ పౌరులు, రాజకీయ కూటములు పార్టీలో చేరడం ద్వారాగానీ, ఎన్.డి.ఎ.లో చేరడం ద్వారాగానీ బీజేపికి తమ మద్దతును ప్రకటిస్తున్నాయి. బీజేపి/ఎన్.డి.ఎ., నరేంద్ర మోడీ లకు పెల్లుబుకుతున్న మద్దతు కనబడుతూనే ఉన్నది.

ఒక రాజకీయ కూటమి ఎన్.డి.ఎ. తో కలవడం జరిగితే, వారి ప్రభావం ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితమవుతుంది, కానీ, వారి చేరిక ఒక బలమైన రాజకీయ సందేశాన్ని ఇస్తుంది. బీజేపి నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిగా ప్రకటించినపుడు, ఇక ఈ పార్టీకి మిత్ర పక్షాలు దొరకడం కష్టం అని కొందరు మీడియా మిత్రులు, రాజకీయ పరిశీలకులు మొదట్లో అన్నారు. ఈ పార్టీ రాజకీయముగా ఒంటరితనాన్ని ఎదుర్కోవలసి వస్తుందని భావించారు. ప్రజామద్దతు పెల్లుబుకుతున్నప్పుడు, ఒక పార్టీ 'ఎటువంటి ఒంటరితనాన్నయినా' భరించగలుగుతుంది. కానీ అటువంటి పరిస్తితి ఎప్పుడూ ఉండదు. బలహీనమైన బీజేపి కంటే, బలమైన బీజేపికి ఎక్కువ మంది మిత్రులను, సహచరులను పొందగలిగే శక్తి ఉంటుంది. బీజేపి మహాసభలలో కనబడే పెల్లుబుకుతున్న ప్రజాదరణ పరిస్తితులను మార్చేసింది. ఎటువైపు గాలి వీస్తున్నది అన్న విషయాన్ని అది స్పష్టంగా తెలియజేస్తున్నది. గుజరాత్, కర్నాటక రాష్ట్రాల్లో బీజేపిని వదిలి వెళ్ళిన వారు అందరూ ఇప్పుడు వెనక్కి వచ్చి పార్టీ బలాన్ని మరింతగా పెంచారు. పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, బీహారు, తమిళనాడు లలో మాకు చాలా మంది మద్దతుదారులు ఉన్నారు. ఎన్నో ఇతర రాష్ట్రాలలో ఎన్నికలకు ముందు ఎన్నికల ఒప్పందాలు, ఎన్నికల తరువాత రాజకీయ ఒప్పందాలకు తావున్నది.

బలమైన బీజేపి బలమైన ఎన్.డి.ఎ. కి తావిస్తుందని నేను ఎప్పుడూ విశ్వసించాను. ఎన్.డి.ఎ. ని ఎలా బలపరచాలనేది అటల్ గారి పుస్తకంలోని ఒక అధ్యాయాన్ని చదివితే తెలుస్తుంది. 1996లో మూడు పార్టీల కూటమిగా ఉన్న ఎన్.డి.ఎ. 1998 నాటికి 24-పార్టీల కూటమిగా పరిణమించింది. ప్రాంతీయ పార్టీలను ఆకర్షించాలంటే ఏ పార్టీ అయినా సంయుక్త పాలనా విధానాలను, వివిధ ఆలోచనలకు విలువనివ్వాలి. ఇప్పుడు ముఖ్యమైనది ఏమిటంటే, ప్రజాదరణ, మిత్రపక్షాల పెంపు, మిత్ర పక్షాలను పెంచుకోవడములో సామాజిక లక్షణం అవసరం. ఇవన్నీ క్రొత్తగా వస్తున్న మార్పుకు ప్రతీకలు.

✵✵✵✵✵